# దాతల సహకారం అభినందనీయం..



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 21 జూన్, 2025 | పేజీలు : 08

## రెండు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/జనగామప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నియోజకవర్గాల అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏటీసీ ఏర్పాటుచేయాలని సంకల్పించిందని దీని లో భాగంగా జిల్లాలోని జనగామ నియోజకవర్గానికి, అలాగే స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గానికి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు మంజూరయ్యాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని అందులో భాగంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏటీసీలను ఏర్పాటుచేస్తుందన్నారు. ఈ కేంద్రాలలో శిక్షణ పొందిన తర్వాత యువత తమ సొంత కంపెనీలను కూడా ఏర్పాటుచేసుకోవచ్చన్నారు.

## యువకుడు ఆత్మహత్య

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ప్రేమించిన యువతి దక్కకపోవడంతో తీవ్ర మనవేదనకు గురైన మండలగూడెం గ్రామానికి చెందిన యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బీబీ నగర్లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మండలగూడెం గ్రామానికి చెందిన డ్యాగల ఎల్లయ్య రాజమణిల ద్వితీయ కుమారుడు డ్యాగల కిరణ్ (24) హైధరాబాద్‌లోని చిక్కడపల్లిలో ఉంటూ అమేజాన్‌లో కొరియర్ బాయ్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అదే సమయంలో ఓ యువతితో పీకల్లోతు ప్రేమలో మునిగిపోయాడు. కానీ తన ప్రేమ విఫలం కావడంతో తీవ్ర మనస్థాపానికి గురై గురువారం రాత్రి యాదాద్రి జిల్లా బీబీ నగర్ మండలం జైనపల్లి గ్రామ శివారులో గల ఓ ప్రైవేట్ వెంచర్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడని స్థానికులు తెలిపారు. కిరణ్ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

# పేదల చెంతకు సంక్షేమం

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయింపు.. ప్రజ్ఞాపూర్‌లో 2,938 మందికి పత్రాలు

### మంత్రి వివేక్ వెంకటస్వామి



**ప్రజాపక్షం/గజ్వేల్ :** ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం కాగా, అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. శుక్రవారం ప్రజ్ఞాపూర్‌లో 2938 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేసి ఆయన ప్రసంగించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర భారం పడుతున్నప్పటికీ కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రజాపాలనతో ప్రభుత్వ పథకాలను పేదల చెంతకు చేర్చి వారి కళ్ళలో ఆనందం చూస్తున్నట్లు తెలిపారు. నాడు ఇందిరమ్మ పేదలకు ఇండ్లను అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచినట్లు గుర్తు చేశారు. కోవిడ్ సమయంలో వైద్యం కోసం తీవ్ర ఇబ్బంది పడగా, దీనిని దృష్టిలో పెట్టుకుని రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ 10 లక్షలకు పెంచినట్లు చెప్పారు. అంతేకాకుండా పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తూ రూ. 900 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసినట్లు పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో రూ 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరి చేయించనునట్లు హామీ ఇచ్చారు. రైతులు పండించిన సన్నధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తుండడంతో పేదలకు సన్నబియ్యం పంపిణీకి మార్గం లభించిందని అన్నారు. ఆర్థికంగా ఎంత ఇబ్బంది ఉన్న మెదక్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రిగా సమగ్రాభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. అలాగే జిల్లాలో లక్షా 86 వేల గృహాలకు 200 ల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుండగా, లక్షా 79 వేల గృహాలకు రూ 500 లకే వంట గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. కలెక్టర్ హైమవతి మాట్లాడుతూ సొంత ఇంటి కల నెరవేరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. మంజూరు చేసిన ఈ ఇండ్లను ఆరు నెలల్లో పూర్తిచేసుకుని పండుగ వాతావరణంలో గృహ ప్రవేశాలు చేయాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి, కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్, ఆర్డీఓ చంద్రకళ, హౌసింగ్ పీడీ దామోదర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, విజయ మోహన్, శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్‌వెంకటస్వామికి అభినందన



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** రాష్ట్ర కార్మిక,ఉపాధి కల్పన గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామికి సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ శుక్రవారం పూలమొక్కను అందచేశారు. ఉమ్మడి ఇంచార్జి మంత్రిగా నియమితులైన వివేక్ వెంకటస్వామి సిద్దిపేటకు తొలిసారిగా అధికారిక పర్యటనకు వచ్చిన సందర్భంగా దుబ్బాక అంబేద్కర్ సర్కిల్ వద్ద మంత్రిని అభినందించారు.



వివరాలు మెయిన్‌లో...

## రేషన్‌షాపుల దోపిడీ!

## మత్తు పదార్థాల అక్రమ రవాణాపై నిఘా

### మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మత్తు పదార్ధాలు సమాజాన్ని భ్రష్టు పట్టించకుండా చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్‌కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో నార్కోటిక్స్ (మత్తు) పదార్థాల నియంత్రణపై తీసుకుంటున్న చర్యలను సంబంధిత కమిటీ సమావేశంలో సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆర్.యం శుభవల్లి, అదనపు కలెక్టర్ నగేష్, అధికారులతో కలిసి చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల అక్రమ రవాణాపై నిఘా పెంచాలని, అనుమానిత ప్రదేశాలలో తనిఖీలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లాలో రైల్వే, బస్ స్టేషన్ లలో విస్తృత తనిఖీలు చేపట్టాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. అదనపు ఎస్పీ మహేందర్, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, ఎస్సీ కార్పొరేషన్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డీఈఓ రాధా కిషన్, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'భూభారతి'కి 6,678 దరఖాస్తులు



**ప్రజాపక్షం/నెక్కొండ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన భూభారతి సదస్సులను నిర్వహిస్తున్నది. అందులో భాగంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని 39 గ్రామపంచాయతీల లోని 18 రెవెన్యూ గ్రామాలలో తహసిల్దారు వేముల రాజకుమార్ డిప్యూటీ తహసిల్దార్ పాలకొండ రవి ఆధ్వర్యంలో రెండు టీములుగా విభజించి ఈ నెల 3 నుంచి 19 వరకు గ్రామ సభలు నిర్వహించారు. 19న నెక్కొండ మండల కేంద్రంలో చివరి గ్రామసభ నిర్వహించగా గ్రామ పంచాయతీ ఆవరణలో మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు వారి భూ సమస్యలకు దరఖాస్తుల వెల్లువ కురిపించారు. తహసిల్దార్ రాజకుమార్ నెక్కొండ వ్యవసాయం మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మాట్లాడుతూ, భూభారతిలో భూ సమస్యలు ఉన్న రైతులు దరఖాస్తులు చెసుకొని పరిష్కరించుకోవాలని ఇందు కోసం ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని వారన్నారు. వివిధ గ్రామాల్లో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు 4678 కాగ తాసిల్దార్ కార్యాలయంలో సుమారు 2000 దరఖాస్తులు, గ్రామ సభలు ముగిసే వరకు వచ్చినవి 4678 దరఖాస్తులు తాసిల్దార్ కార్యాలయం నేరుగా ఇచ్చినవి 2000 మొత్తం 6678 మండలంలో వారి వారి బు సమస్యలు పరిష్కారానికి దరఖాస్తు చేసుకున్న రైతులు. తదుపరి ఇ దరఖాస్తులపై ఏ విధంగా చర్యలు తీసుకోవాలో జిల్లా అధికారుల ఆదేశాల అనంతరం కొనసాగుతుందని తహాసిల్దార్ వేముల రాజకుమార్ తెలిపారు. గ్రామసభల నిర్వహణలో విశేష కృషిచేసిన సిబ్బందిని తహాసిల్దార్ రాజకుమార్ అభినందించారు.డిప్యూటీ తహాసిల్దార్ పల్లకొండ రవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్, మండల రెవెన్యూ సర్వేయర్ తాత కుషాల్ కుమార్, రెవెన్యూ సిబ్బంది తాసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ జొరు శ్యామ్, జూనియర్ అసిస్టెంట్ లు కర్ణ కంటి రాజేష్, లక్క జ్యోత్స్న, సింగారపు రమేష్ మహమ్మద్, కాసిం, ఒగ్గుల సుధాకర్, లాక సూరయ్య, తేప్పే నవీన, దుండి వీరన్న, మహమ్మద్ మదర్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మానుకోటలో ప్రొ.జయశంకర్ విగ్రహావిష్కరణ

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** మానుకోట కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ జాతిపిత ప్రొ.జయశంకర్ సార్ వర్ధంతి పురస్కరించుకుని ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణలో తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా, కులసంఘాల నాయకులు, అన్ని రాజకీయ పార్టీలు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కాళోజీ వాకర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు డాక్టర్ డోలి సత్యనారాయణ పిలుపునిచ్చారు.

# విద్యుత్ ఎస్ఇగా శ్రీనివాసచారికి ఇన్‌చార్జి బాధ్యతలు

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** మానుకోట విద్యుత్ శాఖ ఎస్ఈగా ఖమ్మం ఎస్ఈ శ్రీనివాసాచారికి అదనపు బాధ్యతు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మానుకోట ఎస్ఈ నరేష్ కుమార్ ఇటీవల రూ.80వేలు లంచం తీసుకుంటూ ఏసిబికి చిక్కిన విషయం విధితమే. ఈ నేపధ్యంలో ఆయన స్థానంలో ఇంచార్జి ఎస్ఈగా ఖమ్మం జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈగా పనిచేస్తున్న శ్రీనివాసాచారికి అదనపు బాధ్యతలు ఇచ్చారు.

# పోల్‌ట్యాక్స్ రద్దు చేయాలని వినతి



**ప్రజాపక్షం/ఖానాపూర్:** పోల్‌ట్యాక్స్ రద్దు చేయాలని ఖానాపురం కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఖానాపురం మండలాధ్యక్షుడు మెరుగు గంగాధర్ ఆధ్వర్యంలో కేబుల్ ఆపరేటర్లు అందరూ కలిసి సిఎండి వరుణ్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం సిఎండి వరుణ్‌రెడ్డి ఆపరేటర్ల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ కేబుల్ ఆపరేటర్ల సమస్య మా దృష్టిలో ఉందని, ఎన్నో ఏళ్లుగా ప్రజల వినోదానికి అనుగుణంగా కేబుల్ టివి ప్రసారాలను కొనసాగిస్తున్న కేబుల్ ఆపరేటర్ల పోల్ ట్యాక్స్ ఏళ్ల తరబడి కొంత భాగం పోల్ ట్యాక్స్ చెల్లిస్తూ వస్తున్నారని నూతన విధానం వారికి భాగంగా మారకుండా విద్యుత్ శాఖ అధికారులతో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కేబుల్ ఆపరేటర్ అధ్యక్షులు పాల్వంచ కోటేశ్వరరావు, నర్సంపేట డివిజన్ అధ్యక్షులు జి రాజు, కూన చక్రవర్తి, గోపు వేణుగోపాల్ రెడ్డి, భవాని, శంకర్, మల్లారెడ్డి, ఉమాశంకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో త్రిపుల్ ఐటి ఏర్పాటు చేయాలి




**ప్రజాపక్షం/ఎల్కతుర్తి:** ఎల్కతుర్తిలో త్రిపుల్ ఐటీ ఏర్పాటు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.ఎల్కతుర్తిలో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం బాసర త్రిబుల్ ఐటీకి అనుబంధంగా ఒకటి హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఒకటి ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, దాని కోసం చేయవలసిన ప్రక్రియ అంతా కూడా చేసిందని వారు తెలిపారు. అందులో భాగంగా భూమి లభ్యతకు ప్రభుత్వ భూమి కూడా మండల కేంద్రానికి అందుబాటులో ఉందని, ఇంకా సరిపడ భూమి కోసం చుట్టుపక్కల రైతులతో ప్రభుత్వ అధికారులు చర్చలు చేసి ఆ భూమిని కూడా సేకరించడానికి అన్ని ప్రయత్నాలు చేశారని, అక్కడ రైతులు కూడా విద్యాసంస్థలకు ఇవ్వడానికి సుముఖంగానే ఉన్నారని తెలిపారు. ఇక్కడ విద్యాసంస్థలు ఏర్పాటు చేయడానికి బాసర త్రిబుల్ ఐటీ కి సంబంధించిన వైస్ ఛాన్సలర్ , సిబ్బంది కూడా ఎల్కతుర్తి మండల కేంద్రానికి వచ్చి విద్యాసంస్థ ఏర్పాటు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినారని తెలిపారు.ఈ విద్యాసంస్థమూలంగా ఎల్కతుర్తి మండలం రూపురేఖలు మారిపోనున్నాయని, ఈ ప్రాం త అభివృద్ధికి దోహదపడుతుందని, మన ప్రాంతానికి విద్యాసంస్థ రావడానికి కృషిచేసిన హుస్నాబాద్ శాసనసభ్యులు బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ఈ ప్రాంత ప్రజలు ఆనందంతో మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసి సంబరాలు కూడా చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం ఈ విద్యాసంస్థ ఏర్పాటుకు ప్రారంభంలో హడావుడి చేసింది కానీ కొంతకాలంగా విద్యాసంస్థ ఏర్పాటు ప్రక్రియలో స్తబ్దత నెలకొనడం పలు అనుమానాలకు దారితీస్తున్నదని, స్థానిక మూడు జిల్లాల ప్రజలు అయోమయానికి గురవుతున్నారని, కార్పొరేట్ కాలేజీల్లో లక్షల ఫీజులు చెల్లించి చదివే స్తోమత లేని పేద విద్యార్థులు ఈ విద్యా సంస్థ ఏర్పాటు ద్వారా కొంతమందికైనా చదువుకునే భాగ్యం కలుగుతుందని, కావున మొదటి నుంచి త్రిబుల్ ఐటీ విద్యా సంస్థ ఏర్పాటుకు కృషి చేసిన స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రితో సంప్రదింపులు జరిపి ఈ విద్యా సంవత్సరం నుండి అడ్మిషన్స్ తీసుకొని పేద విద్యార్థులకు చదువుకునే భాగ్యం కలిగించాలని కోరారు. అధిక ఫీజులు చెల్లించి చదువుకోలేని విద్యార్థులకుమంత్రిబాసటగా నిలబడి అడ్మిషన్స్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు ఊట్కూరు రాములు, కర్రె లక్ష్మ ణ్, మర్రి శ్రీనివాస్, ఎల్కతుర్తి మండల కార్యదర్శి శనగరపు రాజ్ కుమార్, సహాయ కార్యదర్శి మర్రి విజయ్ ఉన్నారు.

# సేవే లక్ష్యంగా 'ఆవోపా' అభివృద్ధికి కృషి చేస్తా

### ఆవోపా అధ్యక్ష అభ్యర్థి దొంతుల ఈశ్వరయ్య

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఈ నెల 22న జరిగే ఆవోపా ఎన్నికలలో గెలిపిస్తే సేవే లక్ష్యంగా ఆవోపా అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా ఆవోపా అధ్యక్ష అభ్యర్థి దొంతుల ఈశ్వరయ్య తెలిపారు. 2025–27 సంవత్సరానికి గాను అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న ఈశ్వరయ్య మాట్లాడుతూ తాను కాకతీయ విశ్వవిద్యాలయంలో 1992 నుండి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి 2018వ సంవత్సరంలో పదవి విరమణ పొందడం జరిగిందని,1980–83 సంవత్సరాలలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్టూడెంట్స్ ఆర్గనైజేషన్లలో సహాయ కార్యదర్శిగా, కార్యదర్శిగా పని చేయడం జరిగిందని తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయ దూర విద్యా కేంద్రం ఉద్యోగ సంఘాలలో వివిధ హోదాలలో పనిచేసి, వివిధ జాతీయ, ప్రాంతీయ సేవా సంఘాలలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నానని, గతంలో అవోపా హనుమకొండ కార్యవర్గంలో కార్యవర్గ సభ్యునిగా, ఉపాధ్యక్షునిగా పని చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఆర్యవైశ్య మహాసభ సీనియర్ సిటిజన్ విభాగానికి చైర్మన్ గా పని చేస్తున్నానని, అవోపా మిలీనియం ఫైనాన్స్ కార్పొరేషన్ మెంబర్, అన్నపూర్ణ వెల్ఫేర్ సొసైటీ మెంబరుగా, వాసవి క్లబ్ మెంబర్గా ఉన్నట్లు తెలిపారు.అవోపా అధ్యక్షునిగా ఎన్నికైతే అవోపా వివాహ పరిచయ వేదికను బలోపేతం చేస్తూ ఆన్లైన్లోనే కాకుండా ప్రత్యక్ష రిజిస్ట్రేషన్లు చేస్తూ వివాహ పరిచయ వేదికలను నిర్వహిస్తానని, అవోపాభవనంలో ఉన్నపై అంతస్తులను సద్వినియోగంలోకి తీసుకువచ్చి ఆదాయం పెంపొందిస్తూ అవోపాను ఆర్థికంగా బలోపేతం చేస్తానని తెలిపారు. ప్రతి నెల కార్యవర్గ సభ్య మీటింగ్ పెట్టి కార్యక్రమాల వివరాలను, కొత్త కార్యక్రమాల రూపకల్పన, ఆదాయ వ్యయాలను చూపిస్తూ అందుబాటులో ఉంటానని తెలిపారు. మెడికల్ క్యాంపులను నిర్వహించడం,ఉన్న కార్పొరేషన్లను బలోపేతం చేస్తూ, మరొక 2 కార్పొరేషన్ నిర్వహించడానికి కృషి చేస్తూ ఆదాయాన్ని పెంచడం, ప్రభుత్వం తరపున ఆర్థిక నిధులను మంజూరు చేయించడానికి కృషి చేస్తూ అర్యవైశ్యులకు ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఒక న్యాయస్థాన మీడియేషన్ సెంటర్ ను నెలకొల్పుతానని, విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెంపొందించుటకు మేధావులచే శిక్షణ ఇప్పిస్తూ ఒక గ్రంథాలయాన్ని నెలకొల్పుతానని, పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఆర్థిక సహాయం కొరకు కృషి చేయడం, మెరిట్ విద్యార్థులకు గోల్డ్ మెడల్ అందజేస్తామని తెలిపారు. అలాగే ఉద్యోగ పదోన్నతి, విరమణ పొందిన అవోపా సభ్యులకు సన్మానించి గౌరవించడం,సమాజంలో విశిష్ట సేవలు అందించిన వారికి అవార్డులు అందించడం,అర్యవైశ్య సభ్యుల సమాజ అభివృద్ధి కొరకు సేవలను అందిస్తూ, విహార యాత్రలు, వనభోజనాలను నిర్వహించడం లాంటి కార్యక్రమాలు చేపడుతానని హామీ ఇచ్చారు. ఈ నెల 22న జరిగే ఆవోపా జిల్లా ఎన్నికలలో అధ్యక్షుడిగా తనను అధిక మెజారిటీతో గెలిపించాలని దొంతుల ఈశ్వరయ్య కోరారు.

# కెఎంసిలో రీసెర్చ్ యూనిట్ ప్రారంభం

**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్ :** కాంగ్రెస్ పాలనలో వరంగల్ వైద్య హబ్ గా రూపుదిద్దుకుంటోందని, అన్ని రకాల సేవలతో ప్రత్యేకంగా నిలుస్తోందని ఎంపి డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం కాకతీయ మెడికల్ కళాశాలలో మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్ ను స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు.




ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వైద్య విద్యార్థులు పాఠ్యాంశాలకే పరిమితమవకుండా.. పరిశోధనలపై దృష్టిసారించేందుకు ఈ యూనిట్ దోహదం చేస్తుందని తెలిపారు. యూనిట్ ద్వారా పరిశోధనలు చేపడితే వైద్యశాస్త్ర పురోగతి మరింత సుసాధ్యం అవుతుందని ఎంపీ అన్నారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులకు ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కేఎంసీ ప్రిన్సిపల్ రామ్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# గాజర్ల రవికి నివాళి

**ప్రజాపక్షం/పరకాల:** మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ గణేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి జిల్లా మారేడుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కింటుకూరు అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటరులో మరణించారు. రవి మృతదేహం శుక్రవారం ఆయన స్వంత గ్రామం వెలిశాలకు రాగా విషయం తెలుసుకున్న బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ వేలిశాల గ్రామానికి వచ్చి రవి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అనంతరం మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ నేత గాజర్ల రవి అలియాస్ గణేష్ సోదరుడు అయినటువంటి మాజీ మావోయిస్టు నేత, ప్రస్తుత పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ అలియాస్ ఐతు , వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని వారిని ఓదార్చారు. వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ వెంట బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు శ్రీపతి గోపి, పెరుమాండ్ల అనిల్, శనిగరపు సుమన్, కొడారి అనిల్ తదితరులు ఉన్నారు.

# నేడు వరంగల్ డిపో 1 డయల్ యువర్ డిఎం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** టిజిఎస్‌ఆర్‌టిసి వరంగల్1 డిపో లో ప్రయాణికుల సౌకర్యార్థం శని వారం డయల్ యువర్ డి.ఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ పి అర్పిత తెలిపారు. శని వారం ఉదయం 11:00 గంటల నుండి 12:00 గంటల వరకు 9959226047 ఫోన్ నంబరుకు సంప్రదించాలని కోరారు.హైదరాబాద్, నిజమాబాద్, సిద్ధిపేట, పాలకుర్తి, తరిగొప్పుల రూట్లలో ప్రయాణించే ప్రయాణికులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సలహాలు, సూచనలు తెలియజేయవలసిందిగా డిపో మేనేజర్ కోరారు . ఇట్టి రూట్లలో ఏమైనా సమస్యలు ఉంటె శనివారం ఉదయం 11 గంటల నుండి 12.00 గంటల వరకునేరుగా 9959226047 ఫోనులో సంప్రదించాలని కోరారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు నోటిఫికేషన్




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** రాష్ట్ర ప్రభుత్వం, ప్రయివేటు పాలిటెక్నిక్ కళాశాలల్లో డిప్లమా స్థాయి ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించనున్న టీజీపాలిసెట్. 2025 అడ్మిషన్ కౌన్సిలింగ్‌కు సంబంధించి నోటిఫికేషన్ రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ విడుదల చేసింది. ఈ కౌన్సిలింగ్ 2025 జూన్ 24 నుంచి ప్రారంభమవుతుందని వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ తెలిపారు. ఈ కౌన్సిలింగ్ ద్వారా విద్యార్థులు సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ ఇంజినీరింగ్, మైనింగ్, కెమికల్, ఫుడ్ టెక్నాలజీ, టెక్స్‌టైల్, ప్లాస్టిక్ టెక్నాలజీ తదితర విభాగాల్లో డిప్లమా కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చన్నారు. ఈ కోర్సులు విద్యార్థుల నైపుణ్యాలను అభివృద్ధి చేసి పరిశ్రమంలో ఉపాధికి మార్గం కల్పిస్తాయన్నారు.

# యువత క్రీడలలో రాణించాలి

**ప్రజాపక్షం/రాయపర్తి:** యువత క్రీడలలో రాణించాలని ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మైలారం, రాయపర్తి, రావుల తండా గ్రామాలలోని యువతకు క్రికెట్ కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక ధృడత్వం లభిస్తుందన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహానాయక్, మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మధు, సురేందర్ రాథోడ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బాలరాజు, వేణుగోపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ప్రసాద్, రవీందర్, యూసఫ్, రాంచందర్, సుధాకర్, రాము, అక్బర్, సతీష్, సింహాద్రి, రవి, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# 'భూభారతి' పేరుతో గిరిజనేతరుల అక్రమాలు ఆపాలి

**ప్రజాపక్షం/వెంకటాపూరం:** భూ భారతి గ్రామసభల్లో రెవిన్యూ అధికారులు గిరిజనేతరుల దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించాలని,భూభారతి చట్టం తో షెడ్యూల్ చట్టాలను అధికారులు కాలరాయవద్దని, గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ అన్నారు. శుక్రవారం మీడియా ముఖంగా ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ మాట్లాడుతూ, ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో భూములపై గిరిజనేతలకు హక్కు కల్పించ వద్దని, ఆదివాసీ హక్కుల పరిరక్షణ చట్టాలను రెవెన్యూ అధికారులు కాపాడాలని సూచించారు.అలాగే షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వ భూములు మొత్తం అన్యాక్రాంతం అవుతున్నాయని, అలాంటి భూములు గిరిజనేతరుల ఆధీనంలో ఉన్నాయని, గిరిజనేతరుల దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పూర్తిగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ చట్ట పరిధిలోని ముందుకు పోవాలని సూచించారు,గత ప్రభుత్వం షెడ్యూల్ ప్రాంతంలో సాదాభాయి నామ పేరుతో పార్ల మెంట్ చట్టం మరియు 1/70 చట్టం ఉల్లంఘనకు పాల్పడి షెడ్యూల్ ఏరియాలో 40 సంవత్సరాలుగా గిరిజనేతలకు కానీ పట్టాలు గత ప్రభుత్వం హయాంలో అయ్యాయని గుర్తు చేశారు. వెంకటాపురం మండల వ్యాప్తంగా గిరిజనేతరుల నకిలీ సెటిల్మెంట్ పట్టాలను నియంత్రించాలని,షెడ్యూల్ ఏరియాలో వలస గిరిజనేతరుల అక్రమ పట్టాలను ముందుగా గుర్తించి రద్దు చేయాలనీ కోరినారు.1/59, 1/70, చట్టాలు అమల్లోకి వచ్చాక వలస గిరిజనేతరులు వేలాది ఎకరాల భూములు కబ్జా చేసారని అన్నారు. అందుకే షెడ్యూల్ ఏరియాలో సమగ్ర భూ సర్వే నిర్వహించాలని సూచించారు. రాజ్యాంగ బద్ధత కలిగిన 1/70 చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాలు ఉల్లంఘిస్తున్నాయని తెలిపారు. ఆబాది, గ్రామ కంఠ భూములకు షెడ్యూల్ ఏరియాలో నూతన చట్టం ద్వారా గిరిజనేతరులకు పట్టాలు జారీ చేయరాదని రెవిన్యూ అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ భూములు వలస గిరిజనేతరుల ఆధీనంలో ఉన్నాయని,ఆ భూముల దరఖాస్తులను రెవిన్యూ అధికారులు చట్టపరిధిలో పరిశీలించాలని డిమాండ్ చేశారు.

# ఈనాం పద్ధతిని రద్దు చేయాలి

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** పసుపు కు రూ. 25 వేల మద్దతు ధర ప్రకటించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, ఏఐకెఎంఎస్ వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి రాచర్ల బాలరాజు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్యలు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం, అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకెఎంఎస్) నాయకుల ప్రతినిధి బృందం ఆధ్వర్యంలో వరంగల్ గ్రయిన్ మార్కెట్ ను సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత రెండు రోజులుగా మార్కెట్‌లోని పసుపు యార్డులో తమ ఉత్పత్తులను వ్యాపారులు కొనుగోలు చేయడం లేదని రైతు సంఘాల నాయకులతో రైతులు చెప్పారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ ఈ నామ్ పద్ధతి ద్వారా వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారని, దేశవ్యాప్తంగా ఈవిధానం అనుసరించడం ద్వారా రైతులకు లాభం కంటే నష్టం ఎక్కువ జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ బిడ్డింగ్ ద్వారా జరిగే పద్ధతి వ్యాపార వర్గాలకే లాభం చేకూర్చే విధంగా ఉందన్నారు. గతంలో రైతులు తాము తెచ్చిన ఉత్పత్తులకు ఎంత ధర పలికిందో అప్పుడే తెలిసేదని, ప్రస్తుత అనుసరిస్తున్న పద్ధతి ద్వారా రైతుకు తెలిసే పరిస్థితి లేదని ఆరోపించారు. ఈ నామ్ విధానాన్ని రద్దుచేసి గతంలో మాదిరిగానే వేలంపాట విధానాన్ని అమలు చేయాలని రైతు సంఘాల నాయకులు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అలాగే పసుపు క్వింటాలుకు రూ. 25 వేల రూపాయలు మద్దతు ధరగా ప్రకటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మొగిడే పేరయ్య, బొల్లు ఎల్లయ్య, బరపటి రవీందర్, చంద్రమౌళి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య శిబిరం



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** వరంగల్ ఆటో నగర్ లోని జువెనైల్ వెల్ఫేర్ కరెక్షన్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్స్ లో ఎంజిఎం అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ (పిపియూనిట్) డాక్టర్ ఎం యశస్విని ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యశస్విని మాట్లాడుతూ విద్యార్థులందరికి ఆరోగ్యం పై అవగాహన కల్పించామన్నారు. వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వేడి ఆహారం, గుడ్లు, పాలు తీసుకుంటే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, అనంతరం తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సూపరింటెండెంట్ శ్రీదేవి, ఎంజిఎం హాస్పిటల్ పిపి యూనిట్ సూపర్‌వైజర్ నర్మద, ఏఎన్ఎం ప్రేమలత, రామ రాజేష్ ఖన్నా, ఆశ కార్యకర్త నాగమణి, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధారం లేని కుటుంబానికి సాయం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** మన సనాతన హిందు సేవా సమితి 79వ సేవా కార్యక్రమంలోభాగంగా ఆధారం లేక ఆరోగ్య సమస్యలు, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న హన్మకొండ పోచమ్మ కుంటకు చెందిన సారపాక ఆనంద కుటుంబానికి బియ్యం, నిత్యావసరాలు అందించారు. ఈ కార్యక్రమం లో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, ఉపాధ్యక్షుడు అనుమాండ్ల రాజేందర్, గ్రూప్ సభ్యులు నోముల మహేష్, బాబు, పడకంటి రామ్ చందర్, కుందారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ భూభాగంలో ఆదివాసీలను రక్షించాలి

**తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణ ఆదివాసీ**



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లాలోని ఆది పూర్వం నుండి అనాదిగా అదే గ్రామంలో జీవిస్తున్న ఆదివాసీలను ఆధారాలతో చట్టబద్ధంగా రక్షిస్తూ కాపాడాలని ములుగు జిల్లా గౌరవ కలెక్టర్ దివాకర ఐఏఎస్‌ని తుడుందెబ్బ ఎంఆర్‌పిఎస్ ముఖ్య నేతలు ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి ములుగు జిల్లా ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు చింత కృష్ణ ఆదివాసీ మాట్లాడుతూ ములుగు జిల్లా భూభాగం భారత భాగాన్ని కాపాడాల్సిన దేశ అత్యున్నత ఇండియన్ సర్వీసెస్ అధికారులే చోద్యం చూడడం బాధాకరమిన ఆవేదన వ్యక్తం చేశారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ కేంద్ర కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న శివపురం షెడ్యూల్ ఏరియా గ్రామంలో ఆనాదిగా గ్రామాన్ని నిర్మాణం చేసుకున్న వట్టం, పూనెం వంశస్తులైనటువంటి తుడుం దెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు వట్టం జనార్థన్ జిల్లా ముఖ్య బాధ్యులు పూనెం నాగేశ్వరరావు శాస్త్ర సాంకేతికంతో కూడిన అటవీ హక్కుల చట్టం పట్టా బుక్కు ఉన్నటువంటి ఆదివాసీ భూములను గిరిజనేతరులు అక్రమంగా లక్కోవడం అంటే చట్టాలను ఏ విధంగా గిరిజన రక్షణ అధికారులు ఏ విధంగా రక్షిస్తున్నారో అధికారులు ప్రజలు ప్రజాస్వామ్య మేధావులు ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ, ఉద్యమ పోరాటాల కార్యకర్త నెమలి నర్సయ్య మాదిగ, నాయకపోడ్ దెబ్బ వ్యవస్థాపక పోలిట్‌బ్యూరో సభ్యులు బొల్లెం సారయ్య, నాయక పోడ్, ఎంఆర్‌పిఎస్ మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు వావిలాల స్వామి పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా సన్నద్ధం కావాలి

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సన్నద్ధమై సత్తా చాటాలని నర్సంపేట మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి అధ్యక్షతన నిర్వహించగా మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై మాట్లాడారు . ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కనబడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇప్పటి వరకు ఏలాంటి అభివృద్ధి చేయలేదన్నారు . కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పోలీస్‌స్టేషన్లను ,ప్రభుత్వ కార్యాలయలను అడ్డాగా చేసుకోని అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాజీవ్ వికాసం ,ఇందిరమ్మ ఇండ్ల పథకంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , నాయకులు అక్రమాలకు పాల్పడుతూ సొమ్ము చేసుకుంటు దోచుకుంటున్నారని చెప్పారు. ఏడాదిన్నార కాలంలో స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకుంటున్నదని అన్నారు. నిత్యం మాయ మాటలతో గద్దెనెక్కిన రేవంత్ సర్కార్‌కు ప్రజలు బుద్ధి చెబుతారని భయపడుతున్నారని అన్నారు. ఒకసారీ మోస పోయి గోస పడుతున్నామని మరోసారీ మోస పోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనుకుంటున్నారు. పథకాలకు రూపకల్పన లేకుండా ప్రజల్లో నమ్మకాలను చెప్పేందుకే ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోస్తున్నారన్నారు . నర్సంపేట ఎంఎల్ఏ నియోజక అభివృద్ధిపై అధికారులతో ఏనాడు రివ్యు పెట్టలేదని అభివృద్ధిని పక్కన పెట్టి సొంత లాభాల కోసం అరాట పడుతున్నారని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ , మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న , బిఆర్ఎస్ పార్టీ నాయకులు కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్ ,ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, పాలెపు రాజేశ్వర్‌రావు, గోనే శ్రీదేవి, రాజారాం, క్యాతం శ్రీనివాస్, మోహన్‌రావు, నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు .

# ప్రతి ఒక్కరికీ అభినందనలు

**ప్రజాపక్షం/దామెర:** అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని డిస్నీల్యాండ్ పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం యోగ 2025 ఆకారంలో కూర్చుని ప్రపంచ వ్యాప్త యోగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని కోరుతూ ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్స్ దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీ నివాసం, పాఠశాల డైరెక్టర్లు దయ్యాల శోభారాణి, దయ్యాల రాకేష్ భాను, దయ్యాల దినేష్ చంద్రలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట వాకర్స్ అసోసియేషన్, జిల్లా యువజన,క్రీడల కార్యాలయం వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం మిని స్టేడియం నర్సంపేట లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ యోగాతో ప్రశాంతత విశ్రాంతి లభించడమే గాక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, స్థిరమైన యోగాసనాల వల్ల శరీర అవయవాలకు మనసుకు మధ్య సమన్వయం మెరుగై ఏకాగ్రత పెరుగుతుందన్నారు. రక్తప్రసరణ మెరుగుపడుతుందని గత కొన్ని సంవత్సరాలుగా నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ముందు ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి సమాజ సేవకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ సొసైటీ మాధవి, నీరజ్, సరోజ, యోగ గురువులు సదానందం బాపూజీ, వంశీకృష్ణ బాపూజీ, నరేంద్ర చారి బాబాజీ, డాక్టర్ భారతి, సింగిరికొండ రజని, దీప్తి, వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆడెపు సదానందం, స్టేడియం కబడ్డీ ఇన్చార్జి యాట రవికుమార్ ముదిరాజ్, స్టేడియం రెజ్లింగ్ ఇంచార్జ్ కోచ్ సిరిపురపు మహేష్, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు జగన్, రవి, చంద్రమౌళి, అశోక్, రవి గౌడ్, శ్రీనివాస్, రమేష్, రాజు, శ్రావణ్, రాము, అశోక్, క్రాంతి, మనోహర్, శ్యాంప్రసాద్, సయ్యద్, ఈక సారమ్మ, గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థులు ,స్టేడియం కబడ్డీ, రెజ్లింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# యుద్ధ దాడులు అమెరికా సామ్రాజ్యవాద కుట్రలో భాగమే

**ప్రజాపక్షం/ నర్సంపేట :** పాలస్తీనా, ఇరాన్లపై యుద్ధ దాడులు అమెరికా సామ్రాజ్యవాద కుట్రలో భాగమేనని, ఇజ్రాయిల్, ఉక్రెయిన్ లను ప్రోత్సాహిస్తున్న అమెరికా బారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని, ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం నర్సంపేట పార్టీ ఆఫీస్‌లో కుసుంబ బాబురావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాదం పెట్టుబడి దారీ విధానం సంక్షోభంలో చిక్కు కొని ఆ విధానం అనుసరిస్తున్న అమెరికా అనేక ఆర్థిక సమస్యలతో అంతరంగిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న కారణంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనేక దేశాలపై ఆర్థిక సుంకాలు, ట్యాక్సీలు విధిస్తూ అభివృద్ధి చెందుతున్న దేశాలలో అంతరంగిక సమస్యలను ఎగదోసి, సరిహద్దు దేశాలతో సమస్యలను ఎగదోసి సామ్రాజ్య వాద, పెట్టుబడి దారీ దేశాలు యుద్ధ వాతావరణం కల్పించి యుద్ధాలు చేస్తున్న తీరు భారత దేశం పాకిస్తాన్ సమస్య, ఉక్రెయిన్ రష్యా యుద్ధం, ఇజ్రాయిల్ పాలస్తీనా గాజా యుద్ధ సమస్య, నేడు ఇజ్రాయెల్ ఇరాన్ పై సాగిస్తున్న యుద్ధ దాడులు యావత్ సామ్రాజ్య వాద, పెట్టుబడి దారీ దేశాలు పేద, వర్థమాన అభివృద్ధి చెందుతున్న దేశాలలో దోపిడీ ని పెంచి పోషిస్తున్న తీరు అంతర్గత సమస్యలను పోషించి నేడు పతనం చెందుతున్న తీరుతో యుద్ధాలను ఎగదోయడం జరుగుతుందన్నారు. ఆ క్రమంలోనే నేడు ప్రపంచంలో వివిధ దేశాల్లో జరుగుతున్న యుద్ధ పరిస్థితులు దెబ్బ తింటున్న సామ్రాజ్యవాదం పెట్టుబడి దారీ వ్యవస్థను తేటతెల్లం చేస్తుందన్నారు. దీనికి ప్రత్యామ్నాయం సోషలిస్టు వ్యవస్థ తప్ప ఈ పెట్టుబడి దారీ, సామ్రాజ్య వాద వ్యవస్థ కాదని అందుకు అనుగుణంగా ప్రపంచ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయని, ప్రజలు ప్రజా ఉద్యమాల ద్వారా ఈ దోపిడీ పెట్టుబడి దారీ వ్యవస్థను కూల్చాలని పిలుపు నిచ్చారు. దేశంలో బిజెపి గత పదకొండు సంవత్సరాల పాలనలో దేశాభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా, మతాలకు అతీతంగా పని చేయకుండా విద్వేష రాజకీయాలను, మతోన్మాద రాజకీయాలను చేస్తున్న తీరుతో ప్రపంచం ముందు తలవంపుల పాలు కావడం జరుగుతుందన్నారు.దీనికి వ్యతిరేకంగా పీడిత ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కన్నం వెంకన్న, వంగల రాగసుధ, కనకం సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం



**ప్రజాపక్షం/తొర్రూరు :** నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ అని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అర్హులైన లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. పట్టణంతో పాటు, మండలంలోని పలు గ్రామాలకు చెందిన 56మంది లబ్దిదారులకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.21,11,500ల విలువైన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో ఆర్థికంగా, వెనుకబడిన వర్గాలకు వైద్య చికిత్సల నిమిత్తం అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుందన్నారు. ప్రజారోగ్యానికి సీఎం రేవంత్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోశ్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి, పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్‌గౌడ్, మంగళపల్లి రాంచంద్రయ్య, జినుగ సురేందర్‌రెడ్డి, మల్లేశంగౌడ్, తూనం శ్రావణ్‌కుమార్, చిదిరాల రవి, గంజి ప్రసాద్‌రెడ్డి, రాజేశ్‌యాదవ్, మహేశ్‌యాదవ్, అభిరామ్, మొగిలి, రమేశ్ నాయక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూరు :** గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోనిఅమ్మాపురం,ఖానాపురం, గుర్తూరు, జమస్థాన్‌పురం, చింతలపల్లి, మాటేడు, పోలెపల్లి, మడిపెల్లి, చీకటాయపాలెం, వెంకటాపురం, వెలికట్ట, నాంచారిమదూరు, కర్కాల గ్రామాల్లో రూ.2.70కోట్లు సీఆర్ఆర్,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, అంగన్‌వాడీ భవనం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లెల్లో మౌళిక సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. రాజకీయాలకు, పార్టీలకతీతంగా గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధిపర్చనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని చెప్పారు. ప్రతీ గ్రామంలో అంతర్గత రహదారులు ఏర్పాటు చేసి పల్లెల ప్రగతికి బాటలు వేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో తాగు,సాగు నీరు ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేయనున్నట్లు హామీ ఇచ్చారు.

# సమస్యల పరిష్కారానికి పల్లెబాట



**ప్రజాపక్షం/పాలకుర్తి:** గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పల్లెబాట చేపట్టినట్లు టీపీసీసీ వైస్‌ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని దాసుగూడెం తండా, కన్యాతండా, దంతాల గడ్డ తండా గ్రామాలలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె హాజరై మాట్లాడుతూ ఈ తండాలు నిజంగా 10 సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధికి దూరంగా ఉన్నట్లు కనిపిస్తుందని ప్రజల మాటల్లో స్పష్టంగా వినిపించిందన్నారు. ఇలాంటి పరిస్థితులలో పల్లెబాట ద్వారా ప్రజల గడప దాకా వెల్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా గమనించడం ఎంతో అవసరమన్నారు. ఈ సమస్యలపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి చెప్పి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సమస్యలను త్వరితగతిన చర్యలు తీసుకునే బాధ్యతను తాము తీసుకుంటున్నామని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఎంతో శ్రద్దగా, కృషితో నియోజకవర్గ అభివృద్ధికి పనిచేస్తున్నారన్నారు. ఏఎంసీ చైర్‌పర్సన్ మంజుల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి



**ప్రజాపక్షం/రాయపర్తి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబి జెండా ఎగురవేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, చేరికల కమిటి చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మైలారం గ్రామంలోని ఆయన నివాసంలో గ్రామ పార్టి అధ్యక్షుడు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టి గెలుపుకోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహానాయక్, మాజీ ఎంపీపీ అనిమి రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రంగారెడ్డి, నాయకులు మధు, సురేందర్ రాథోడ్, వేణుగోపాల్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, సారయ్య, యాదవ రెడ్డి, యాకయ్య, చందు నాయక్, యాకయ్య, సంపత్ రెడ్డి, కుమార్, ఎల్లస్వామి, సంపత్, రాములు, కుమార్, సుధాకర్, దర్గయయ, రవి, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# గాజర్ల రవి పార్థీవ దేహానికి నివాళి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ నాయకుడు గాజర్ల రవి అలియాస్ గణేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి జిల్లా మారేడుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కింటుకూరు అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటరులో మరణించారు. మృతదేహం స్వంత గ్రామానికి రాగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వెలిశాల గ్రామానికి వచ్చి పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అనంతరం మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ నేత గాజర్ల రవి ఉదయ్, గణేష్ సోదరుడు అయినటువంటి మాజీ మావోయిస్టు నేత, ప్రస్తుత పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ ఐతు తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని ఆయనను ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ప్లాట్లను లాక్కునే ప్రయత్నాన్ని అడ్డుకోండి..

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ మండలంలోని శామీర్ పేట గ్రామంలో తాము 2015లో 168 గజాల చొప్పున ప్లాట్లను కొనుగోలు చేసి కంచె ఏర్పాటుచేసుకున్నామని, బాలరాజు అనే వ్యక్తి కంచెను ధ్వంసం చేసి జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్‌తో సెటిల్మెంట్ చేసుకోవాలని చెప్తున్నారని తమకు న్యాయం చేయాలని బాధితులు బానోత్ రవి, బానోత్ బిక్షపతి, నక్క సురేందర్, నక్క శాంభవి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌కు ఫిర్యాదు చేశారు. పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు.

## ముమ్మాటికీ బూటకపు ఎన్‌కౌంటర్

**ప్రజాపక్షం/చిట్యాల:** ఉమ్మడి చిట్యాల మండలం ఒకప్పుడు విప్లవాల పురిటిగడ్డగా పేరుగాంచిందని,చిట్యాల విప్లవాల త్యాగాల మీద మరణాల సంతకాలుగా మారిందని మాజీ మావోయిస్టు నేత, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గాదర్ల అశోక్ అన్నారు. ఉమ్మడి చిట్యాల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు గాదర్ల రవి అలియాస్ గణేష్ గత బుధవారం ఆంధ్రప్రదేశ్ అల్లూరి జిల్లా రంపచోడవరం మారేడుమిల్లి అడవి ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందారు. చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం అమరవీరునికి నివాళులర్పించారు. అశోక్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమరవీరుల మృతదేహాలను ఇవ్వడానికి భయపడుతున్నారని, ఒక విప్లవకరుడు నేలకొరిగితే లక్షలాదిమందిగా పుట్టుకొస్తారని భయంతో నిర్బంధ కాండను విధిస్తున్నారన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/గణపురం:** మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని గణపురం ఎస్సై రేఖ అశోక్ అన్నారు. శుక్రవారం గణపురం మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ పాఠశాలలో మత్తు పదార్థాల వల్ల వచ్చే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అశోక్ మాట్లాడుతూ మాద క ద్రవ్యాల నిర్మూలనకై, ఆన్లైన్ లో జరిగే ఆర్థిక మోసాల పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు తమ పూర్తి సమయాన్ని చదు వుకోసం కేటాయించి గొప్ప ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. పోలీస్ సిబ్బందులు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 23న విద్యార్థులకు పురస్కారాలు

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టి వారిలో స్ఫూర్తి నింపేందుకే నగదు పురస్కారాలను అందజేస్తున్నట్లు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి,ఎంఈవో ఉప్పలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23న కట్కూరి అశ్వినీ జ్ఞాపకార్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ పాల్గొని టెన్త్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల, గురుకులాల వసతి గృహాల విద్యార్థులకు పోత్సాహకాలను అందిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అపరిచితులతో మాట్లాడొద్దు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి విక్రమ్ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ నల్సా యొక్క డీఏడబ్ల్యూఎన్ డ్రగ్ ఫ్రీ ఇండియా స్కీమ్ 2025పై అవగాహన సదస్సు స్థానిక ప్రభుత్వ స్కూల్‌లో నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని, ఏవిదమైన తిను పదార్థాలు ఇచ్చినాతీసుకోకూడదన్నారు.

# సంక్షేమ సారథి మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/మంగపేట:** సంక్షేమ సారథి మంత్రి సీతక్క అని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. శుక్రవారం మంగపేట మండలం అకినేపల్లి మల్లారం గ్రామంలో ఇటీవల మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల కి ముగ్గులు పోసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో మంజూరు కానీ పేదవాడి సొంతింటి కలని నేడు మంత్రి సీతక్క సాకారం చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు మొదటి విడతలో అకినేపల్లి మల్లారం గ్రామ పంచాయతీ కి మొత్తం పదమూడు ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, త్వరలోనే మరో విడతలో అర్హులైన పేదలందరికీ పార్టీలకతీతంగా ఇందిరమ్మ పక్కా ఇండ్లు మంత్రి సీతక్క సహకారంతో మంజూరు అవుతాయని అర్హులైన వారు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సాంబశివరెడ్డి అన్నారు ఇంటి నిర్మాణం చేపట్టేటప్పుడు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని గ్రామపంచాయతీ కార్యదర్శి, గృహ నిర్మాణ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి లబ్ధిదారులకు సేవలు అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆమని కాంగ్రెస్ పార్టీ నాయకులు ధూళిపాల బాలకృష్ణ కటుకూరి శేషయ్య, శెట్టిపల్లి నర్సింహారావు, రవి, సాంబశివరావు, రాజు, శెట్టిపల్లి పూలమ్మ గ్రామ పంచాయతీ సిబ్బంది చెట్టిపల్లి వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల అక్రమ రవాణాపై నిఘా పెంచాలి

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** మత్తు పదార్థాలు సమాజాన్ని భ్రష్టు పట్టించకుండా చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో నార్కోటిక్స్ (మత్తు) పదార్థాల నియంత్రణ పై తీసుకుంటున్న చర్యలను సంబంధిత కమిటీ సమావేశంలో సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆర్.యం శుభవల్లి, అదనపు కలెక్టర్ నగేష్, అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొని సమావేశ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజాన్ని భ్రష్టు పట్టించే మత్తు పదార్థాల అక్రమ రవాణా పై నిఘా పెంచాలని, అనుమానిత ప్రదేశాలలో తనిఖీలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లాలో రైల్వే, బస్ స్టేషన్ లలో విస్తృత తనిఖీలు చేపట్టాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. వైద్యపరంగా మత్తు వినియోగించడంలో తప్పనిసరిగా ప్రిస్క్రిప్షన్ ఉండాలని వైద్యుల అనుమతి లేనిదే విక్రయాలను చేపట్ట రాదని డ్రగ్స్ పర్యవేక్షక అధికారులను ఆదేశించారు. పాఠశాలలో కళాశాలల్లో మాదకద్రవ్యాలపై కార్యకలాపాలు చేపట్టి యువతకు విస్తృతంగా అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులకు తెలియజేశారు. ఈనెల 26వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పోస్టర్లు, కరపత్రాలతో విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. నాషా ముక్త్ భారత్ 2020 ఆగస్టు 15న ప్రారంభించబడినందున, దేశంలోని అన్ని జిల్లాల్లో అమలు చేస్తూ నాషా ముక్త్ భారత్ అభియాన్ కార్యకలాపాలను ఉన్నత విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయ ప్రాంగణాలు పాఠశాలలపై దృష్టి సారించిందని తెలియజేసారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని ఎదుర్కోవడానికి, వికలాంగులు, సీనియర్ సిటిజన్లు, లింగమార్పిడి వ్యక్తుల సాధికారత శాఖ మిషన్ పరివర్తన కార్యక్రమాన్ని ప్రారంభించిందని NMBA కింద అవగాహన కార్యకలాపాలను నిర్వహించడానికి కమ్యూనిటీ విద్యావేత్తలను నియమించిందన్నారు. జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, మాదకద్రవ్యాల దుర్వినియోగంతో సంబంధం ఉన్న ప్రమాదాలు, వ్యక్తులు, సమాజాలపై వాటి హానికరమైన ప్రభావాల గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ జూన్, 2025 మాసానికి సూచనాత్మక కార్యకలాపాల జాబితాను ప్రతిపాదించి నిర్వహించిన కార్యకలాపాలను ప్రతి రోజు సమీక్షిస్తూ చర్యలు తీసుకుంటున్నదన్నారు.



ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, ఎస్సీ కార్పొరేషన్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డీఈఓ రాధా కిషన్, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల ఉనికి లేకుండా చేయడానికి అన్ని శాఖలు పనిచేయాలి




**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** జిల్లా ఎస్పీ పరితోష్‌పంకజ్ ఆదేశాల ప్రకారం శుక్రవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ శాఖలకు చెందిన అధికారలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఏ.సంజీవరావు మాట్లాడుతూ జూన్ 26 అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా 2026 జూన్ వరకు వారోత్సవాలను నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సందర్భంగా మత్తు పదార్థాల వినియోగం ,అక్రమ రవాణా కు వ్యతిరేకంగా అన్ని శాఖలు పనిచేయాలన్నారు. విద్యాసంస్థలలోఇతర పని ప్రాంతాలలో మాదక ద్రవ్యాల దుర్వినియోం వాటి వలన జరిగే అనార్థల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు వారం రోజుల పాటునిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఆర్‌డిఓ రవీందర్‌రెడ్డి ,జిల్లా విద్యాశాఖాదికారి వెంకటేశ్వర్లు ,ఎస్న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, ఎక్సైజ్ శాఖ ఎస్ఐలు ఉద్యానవన శాఖ , మున్సిపల్ శాఖకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాలలో... వెలుగు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రజాహితం కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తూ పేదల జీవితాలలో వెలుగు నింపుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి కోరిక మేరకు గజ్వేల్ నియోజకవర్గానికి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి 3500 ఇండ్లు కేటాయించగా, ఆరు నెలల్లో నిర్మించుకొని పండగ వాతావరణంలో గృహప్రవేశాలు చేయాలని కోరారు. పేదల అభ్యున్నతి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి అర్హులైన ప్రతి పేదకు తెల్ల రేషన్ కార్డు అందిస్తుండగా, రూ 500 బోనస్ తో సన్న బియ్యం పంపిణీ చేపట్టిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ హామీలు ఇవ్వడం తప్ప పేదలను ఆదుకున్న పాపాన పోలేదని, కనీసం నిర్మించిన ఇండ్లను సైతం కేటాయించలేని దుస్థితి నెలకొన్నట్లు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇంటి నిర్మాణ నిమిత్తం రూ.5 లక్షలు మంజూరీ చేస్తూ సాహసోపేత నిర్ణయం తీసుకోగా, దివంగత ప్రధాని ఇందిరాగాంధీ 20 సూత్రాల పథకం అమలుతో కూడు, గూడు, గుడ్డ, వెట్టి చాకిరి విముక్తి, బ్యాంకుల జాతీయకరణ తదితర పథకాల అమలుతో పేదల సంక్షేమానికి కట్టుబడగా, ఆమె ఇచ్చిన స్ఫూర్తితో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాల పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా గత ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు వేసి చేతులు దులుపు కోగా, ఆర్థిక భారం పడుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నియామక పత్రాలు అందజేసి నిరుద్యోగుల కండ్లల్లో సంతోషం చూస్తున్నట్లు స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రూ 2 లక్షల పంట రుణమాఫీ వంటి సాహసోపేత నిర్ణయం తీసుకోవడం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని వివరించారు.




# సిఎం ఫ్లేక్సీకి పాలాభిషేకం చేసిన ఇందిరమ్మ లబ్ధిదారులు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట మున్సిపల్ పరిధిలో 37వ వార్డులో పెద్దవత్తును ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందున లబ్దిదారులు సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మున్సిపల్ కౌన్సిలర్ సాకి భాగ్యలక్ష్మి ఆనంద్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన వార్డు పరిధిలో లబ్దిదారులకు ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో లబ్దిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. నియోజక వర్గంలో 3వేల ఇండ్లు ప్రోసిడింగ్‌లు పంపిణీ అందచేశారు. గత ప్రభుత్వంలో నిరుపేదలకు ఇండ్లు కల్పించటంలో విఫలమైందన్నారు. అర్హులైన పేదలకు అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వం చెప్పిన విధంగా ఆరుగ్యారంటీలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. పేదలకు సోంతింటి కలను నిజం చేసిన కాంగ్రెస్ సర్కార్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నియోజక వర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ, మంత్రులు వివేక్‌వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజేశ్వరరావుకు కెసిఆర్ ఆశీస్సులు



**ప్రజాపక్షం/గజ్వేల్:** బిఆర్ఎస్ నాయకులు, సిద్ధిపేట జిల్లా హరితసేన అధ్యక్షులు చెప్యాల రాజేశ్వరరావు తన జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, తన్నీరు హరీష్ రావు, జాగృతి చైర్మన్ ఎమ్మెల్సీ కవిత ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వారికి ఆయన పూల మొక్కలు, మిఠాయి అందజేశారు. అనంతరం రాజేశ్వరరావును మాజీ సీఎం కెసిఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జాగృతి అధ్యక్షులు ఎమ్మెల్సీ కవిత తదితరులు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# భూ సమస్యలు పరిష్కరించేందుకే భూభారతి రెవెన్యూ సదస్సు



**ప్రజాపక్షం/నర్సాపూర్:** పెండింగులో ఉన్న భూ సమస్య లు పరిష్కరించేందుకే ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి తహాసిల్దార్ శ్రీనివాస్ పెండింగ్ భూములకు సంబంధించిన దరఖాస్తులను తీసుకున్నారు. వీలైన సమస్యలను భూభారతిలో పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సిద్ధిరామిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, కిషన్, శివకుమార్, సత్యనారాయణ ముకుందం రెడ్డి తదితరులు ఉన్నారు. అదే విధంగా నర్సాపూర్ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో రెవెన్యూ అధికారులు భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించి రైతుల నుంచి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాగజ్ మద్దూర్ మాజీ సర్పంచ్ శివకుమార్, రైతులు జగపతి, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి మేళ

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రం లోని కూరగాయల మార్కెట్లో అంగన్వాడి మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ హేమా భార్గవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రెండున్నర సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరూ ఆయా గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో చేరాలని సూచించారు. మన అంగన్వాడి కేంద్రంలో ఉంటే టీఎల్ఎం డిస్ప్లే చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సూపర్వైజర్లు కవిత, సరళ కుమారి, లక్ష్మీనరసమ్మ ,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్, ఏఎంవీఐ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రైవేటు పాఠశాలల బస్సులను తనిఖీ చేశారు. నార్సింగి, పాపన్నపేటలో కలిపి మొత్తం ఐదు బస్సులను తనిఖీ చేసి బస్సుల ధ్రువపత్రాలను పరిశీలించారు. నిబంధనల ప్రకారం అన్ని పత్రాలను సరిగా ఉన్నాయన్నారు. డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. పోలీసు సిబ్బంది, తదితరులున్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన గడ్డం శ్రావణ్, (పద్మశాలి) నిన్నటి రోజున ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకుని చనిపోవడం జరిగింది. ఈ విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల తో సమాచారం తెలుసుకున్న పేదల పెన్నిధి ఆత్మీయులు ఆపదలో ఆదుకునే సృహ కలిగిన నాయకుడు కంట రెడ్డి తిరుపతిరెడ్డి పెద్ద మనసుతో ఆ కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా గ్రామానికి చెందిన పాతూరి నాగగౌడ్ చనిపోయిన విషయం తెలుసుకున్న కంటరెడ్డి తిరుపతిరెడ్డి ఆ కుటుంబానికి కూడా తన సహచరులతో కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు దుర్గయ్య, ఎల్లం యాదవ్, గుమ్ముల మైసయ్య, మెట్టు బాలయ్య, అక్కపల్లి ఎల్లారెడ్డి, సాకలి శీను, ఎండి హబీబ్ దొంతరమైన రాములు, మెట్టు రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మూఢ నమ్మకాలతో గ్రామాల ప్రజలు బెంబేలు

**ప్రజాపక్షం/కొండపాక:** ఆధునిక సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్న సమయంలో సైతం మూఢ నమ్మకాలతో బెంబేలెత్తుతున్నారు.మంత్ర తంత్రాలను నమ్ముతూ వాటిని ఆశ్రయిస్తున్నారు.కొండపాక మండలం వెలికట్ట గ్రామంలో ఇలాంటి విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. వివిధ రకాల కారణాలతో కొంతమంది వ్యక్తులు మంత్రగాలుగా భావించే వ్యక్తులను ఆశ్రయిస్తూ మూఢ నమ్మకాల ప్రలోభాలకు గురవుతున్నారు. వెలికట్ట గ్రామంలో ఓ విధిలో మూడు రోడ్ల కూడలిలో మంత్రాలు చేసిన వస్తువులను రాత్రిపూట పెట్టి వెళ్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఇలాంటి విషయాలు తరచుగా కనబడడంతో ఆందోళనకు గురవుతున్నారు. ఈ విషయాలపై గ్రామస్తులు అవగాహన కల్పించాల్సిన అవసరం ప్రభుత్వ అధికారులపై ఉంది.

## వివేక్‌వెంకటస్వామిని మర్యాద పూర్వకంగా కలసిన సిపి అనురాధ



**ప్రజాపక్షం/సిద్దిపేటప్రతినిధి:** రాష్ట్ర కార్మిక,ఉపాధి కల్పన గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామికి సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలసి పూలమొక్కను అందచేశారు. ఉమ్మడి ఇంచార్జి మంత్రిగా నియమితులైన వివేక్ వెంకటస్వామి సిద్దిపేటకు తొలిసారిగా అధికారిక పర్యటనకు వచ్చిన సందర్భంగా దుబ్బాక హబ్షిపూర్ చౌరస్తా అంబేద్కర్ సర్కిల్ వద్ద మర్యాద పూర్వకంగా కలసి పూలమొక్కను అందచేశారు. సిద్దిపేట జిల్లా శాంతిభద్రతల పరిస్థితిని మంత్రికి సిపి అనురాధ విన్నవించారు.

## ఏడుపాయల్లో కాటేజెస్ నిర్మాణం కోసం వినతిపత్రం

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల్లో నూతనంగా కాటేజెస్ నిర్మాణం చేపట్టి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రమేష్ రెడ్డికి మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం రోజురోజుకీ అక్కడికి వచ్చే భక్తులు సంఖ్య పెరుగుతుందన్నారు. 2007లో ఆలయాన్ని రాష్ట్ర ఫెస్టివల్ గా డిక్లేర్ చేయడం జరిగిందన్నారు. 2008లో స్టేట్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా అప్పటి మంత్రి గీతారెడ్డి చే ఒక కోటి 50 లక్షలు రూపాయలతో కాటేజెస్ నిర్మింప చేశామన్నారు. అదే సంవత్సరం ఇండియన్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా కేంద్రం నుంచి ఈ ప్రాంతంలో ఒక ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేసి అందులో హరిత రెస్టారెంట్ ను నిర్మింప చేశామన్నారు. టూరిజం శాఖ స్పందించి భక్తుల సౌకర్యార్థం సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు.

## హుస్నాబాద్ అంగడిలో దోపిడీని అరికట్టేది ఏవరు?

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** హుస్నాబాద్ అంగడిలో ప్రభుత్వం సూచించిన ధరల కంటే అదనంగా వ్యాపారస్తుల గుత్తేదారులు ముక్కు పిండి వసూల్ చేస్తున్న అడిగే నాధుడే లేదని వెంటనే వారిపై మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు తీసుకోకుంటే అందోళన చేస్తామని బిఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం అయన హుస్నాబాద్‌లో వారసంతలో కొద్దిసేపు వ్యాపారస్తుల సమస్యలపై అరాతీశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలోనే అత్యధిక వ్యాపార కేంద్రాంగా పేరుగాంచిన హుస్నాబాద్ వార సంత అంగడి ప్రతి ఏడాది కోట్లాది రూపాయల వ్యాపారం మార్పడి జరుగుతున్న కనీసం అంగడికి వచ్చె వ్యాపారస్తులకు మంచి నీరు, ట్యాయిలేట్స్ ఎండ నుంచి మనుసులకు గాని సశువులకుగాని, కూరగాయలు అమ్ముకునే వారి సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాధుడే లేదని ,అంగడి గుత్తెదాలు వ్యాపారస్తుల నుండి రెండితలు వసూల్ చేస్తున్న మున్సిపల్ అధికారులు ఎందుకు పట్టించు కొవడంలేదని ప్రశ్నించారు. అంగడిలో జరగుతున్న అక్రమ వసూళ్లపై విచారణ జరిపి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కోరారు. అధికారులు స్పందించని ఎడల మేమె ప్రజల నుండి అందోళన చేపడుతామనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మేకల వికాస్ యాదవ్‌పాల్గోన్నారు.



## రెవెన్యూ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక వద్ద ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి బాట రెవెన్యూ సదస్సులు భూభారతి చట్టం కార్యక్రమంలోభాగంగా నర్సాపూర్ ఆర్టీవో మైపాల్ రెడ్డి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మైపాల్ రెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు అని చిన్న చిన్న సమస్యలు పేర్లలో తప్పులు తండ్రి భర్త పేరుతో తప్పులు తదితర వాటిలో చేయగలిగినవి పూర్తి అవుతాయని గ్రామంలోని ఏమైనా భూసమస్యలు ఉన్నట్లయితే రైతులు రెవిన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. భూ సమస్యల భాగంలో చట్ట ప్రకారం వేసలు బాటు ఉంటే రైతులకు మేలు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. రెవెన్యూ సదస్సులో భూములకు సంబంధించిన అన్ని రకాల సమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కమలాద్రి, డిప్యూటీ తహసిల్దార్ షఫీయోద్దీన్, ఆర్ఐ కిషన్ రెవెన్యూ సిబ్బంది రైతులుపాల్గొనడం జరిగింది.



## మల్లికార్జున స్వామి క్షేత్రంలో రాహుకాల పూజ

**ప్రజాపక్షం/కొండపాకః** కొండపాక మండల మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో శుక్రవారం నాడు రాహు కాల పూజ క్షేత్ర నిర్వాహకులు డాక్టర్ చెప్పెల హరినాథశర్మ ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఉదయం 6.30 గంటలకు గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభం కాగా విజయదుర్గా మాతకు విశేష పంచామృత ఫలరస అభిషేకం నిర్వహించి పట్టువస్త్రాలతో అలంకరించారు.అనంతరం సంతాన మల్లికార్జున స్వామి వారి అభిషేకం నిర్వహించారు.ఉదయం పది గంటల నుండి ఒంటి గంట వరకు రాహుకాల పూజ శాస్త్రోక్తంగా జరిగింది.రాహుకేతు దోషనివారణ కోసం అష్టనాగపూజ నిర్వహించి కుజ దోష నివారణకు సుబ్రహ్మణ్య స్వామి వారి అభిషేకం నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో క్షేత్ర నిర్వహణా కమిటీ సభ్యులు అయితా బాలరాజేశం నర్సింహారెడ్డి, చికోటి రాజేంద్రప్రసాద్, తిరుపతిరెడ్డి, మర్యాల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



## బగలాముఖి అమ్మవారి ఆలయంలో అక్షరాభ్యాసాలు



**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండల కేంద్రం లోని అంగన్వాడి పిల్లలకు శ్రీ బగలాముఖి శక్తిపీఠంలో అక్షరాభ్యాసాలు చేయించడం జరిగింది. శ్రీ బగలాముఖి శక్తిపీఠం వ్యవస్థాపకులు వెంకటేశ్వర శర్మ చేతుల మీదుగా చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సిడిపిఓ హాజరై చిన్నారులకు అమ్మవారి సన్నిధిలో అవకాశం దక్కడం చాలా గర్వకారణమని చిన్నారులు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో ఉండి మంచిఅక్షరాభ్యాసాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సూపర్వైజర్ సంతోష, అంగన్వాడీ టీచర్లు నవీన, కృష్ణవేణి, ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం..



**ప్రజాపక్షం/శివ్వంపేట :** వ్యక్తి అదృశ్యమైన ఘటన శివ్వంపేట మండలం పాంబండ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన యండి యూసుఫ్ నర్సాపూర్‌లోని పూల దుకాణంలో పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. రోజులాగే ఈ నెల 18వ తేదిన నర్సాపూర్‌కు పనినిమిత్తం వెళ్లగా ఇంకా రాలేదని షాపు యజమాని ఫోన్ చేయడంతో యూసుఫ్‌కు ఫోన్ చేస్తే స్విచాఫ్ వచ్చిందన్నారు. రెండు రోజుల వరకు బంధువుల వద్ద, తెలిసిన వారి వద్ద ఆరా తీసినా ఆచూకి లేకపోవడంతో యూసుఫ్ భార్య అఫ్రిన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/కొండాపూర్:** రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదల కొరకు ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని తీసుకొచ్చింది. హామీల్లో చెప్పిన విధంగా ఈ పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చి రాష్టంలోని ఇల్లు లేని వారిని గుర్తించి వారికి 5 లక్షల ఆర్థిక సహాయం అందించనుంది. ఇళ్లకు భూమి పూజ కార్యక్రమం కూడా ప్రారంబించి పట్టా సర్టిఫికెట్ లు అందజేస్తున్నారు. అందులో భాగంగానే మండల పరిధిలోని గిర్మాపూర్ గ్రామంలో ఇందిరమ్మ, ఇండ్ల భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు గిర్మాపూర్ మాజీ సర్పంచ్ జయరాములు,కొండాపూర్ ,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి



**ప్రజాపక్షం/కొండపాక:** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య సూచించారు.కుకునూరుపల్లి మండలం ఎల్లయ్య గూడెం, బోబ్బాయిపల్లి ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం సందర్శించారు.పాఠశాలల్లో బడిబాట సందర్భంగా విద్యార్థుల నమోదు గురించి తెలుసుకున్నారు.విద్యార్థులకు బ్రిడ్జి కోర్స్ అందివ్వాలని బేస్‌లైన్ పరీక్షలు నిర్వహించి ఫలితాలను ఆన్‌లైన్ చేయాలన్నారు.చిన్నపిల్లలకు జాయ్‌ఫుల్ లర్నింగ్ చేయాలన్నారు.పాఠశాలలో ప్రస్తుతం ఉన్న విద్యార్థులతో పాటు బడిలో చేరిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.ఎఫ్ ఎల్ ఎన్ ప్రకారం బోధన్ సాగాలన్నారు.ఇటీవల శిక్షణ పొందిన అంశాలను అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు స్వప్న, అశ్విని, సిఆర్‌పి సంతోష్, ఉపాధ్యాయులు ఉన్నారు.

# భూ భారతి సదస్సులో కాకర్లపల్లి గ్రామస్తుల దరఖాస్తు

## రెడ్డి చెరువు ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని వినతి



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** మంథని కేంద్రం లోని మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అనిల్ రెడ్డికి కాకర్లపల్లి దళితులు దరఖాస్తు అందజే శారు. మంథని శివారులోని సర్వే నెంబర్ 633 అలాగే 634 లో 16 ఎకరాల రెడ్డి చెరువు ప్రభుత్వ భూములు గత 50 సంవత్సరాల క్రితం నిరుపేద దళితులకు ప్రభుత్వం ఇచ్చిందని ఈ భూములకు పట్టాలు ఇవ్వా లని అనేక సంవత్సరాలుగా దళితులు న్యాయ పోరాటం చేస్తున్నారని అన్నారు. భూభారతి చట్టం ప్రకారం పేదలకు అసైన్డ్ ప్రభుత్వ భూములను పంపిణీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటిం చిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాకర్లపల్లి గ్రామ దళితుల ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని రెడ్డి చెరువు ప్రభుత్వ భూములను దళితులకు ఇచ్చి పట్టాలు చేయాలని దరఖాస్తులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, కాకర్లపల్లి గ్రామ దళితులు గుండారపు శ్రీనివాస్, మంథని రామచందర్, బూడిద మధునయ్య, గుండారపు భూమయ్య, బోసిల్లి గట్టయ్య, మంథని అశోక్, మంథని రాజశేఖర్, మంథని సమ్మయ్య, శ్రీకాంత్ చంద్రమ్మ,నిర్మల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంతరామ్ భూముల కబ్జాపై ఎంపికి ఫిర్యాదు



**ప్రజాపక్షం/గోదావరి‌ఖని :** పెద్దపల్లి జిల్లా అం తర్గాం మండల కేం ద్రంలో మూతపడిన వీ వింగు, స్పిన్నింగు మిల్లు ల భూముల కబ్జాపై పెద్ద పల్లి ఎంపీ గడ్డం వంశీకృ ష్ణకు శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు అంతర్గాం ప్రాంత బర్మా, శ్రీలంక కాందిశీకుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇండిబెల్లి రవీందర్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్.శోభన్‌బాబు, ముఖ్య సల హాదారుడు సాధనాల మోహన్‌రావులు తెలిపారు. సుమారు 60 ఎకరాల భూ ములను అ క్రమించ డంతోపాటు మూడు తాగునీటి బావులను కూడ అక్రమించారని తెలిపారు. మిల్లుల భూములను తిరిగి స్వాధీనం చేసుకునేలా చర్యలు తీసుకోవా లని కోరారు. మిల్లుల్లో పనిచేసిన కాందిశీక కా ర్మి కులకు రావాల్సిన బకాయి వేతనాలు ఇప్పించి, వారి కోసం నిర్మించిన పునరావాసకాలనీలో ఒక్కొ క్కరికి 10 గుంటల స్థలాన్ని కేటాయించేలా చూడాలని ఎంపీని కోరినట్లు వారు తెలిపారు.

## ఎల్లమ్మకు ఆదివాసుల ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/ముత్తారం :** ఆదివాసుల కులస్తుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకు న్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీ కుల పెద్దలు పొలం గట్టయ్య, పోలం పోషాలు, తోట దివాకర్, జంగ మొండయ్య, పొలం ల క్ష్మ య్య తోపాటు ఆదివాసి కులస్తుల ఆధ్వర్యంలో ఎ ల్లమ్మ తల్లి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మేకలను బలిచ్చారు. ఈ సందర్భంగా ఆదివాసి కుల పెద్దలు పోలం గట్టయ్య,పోలం పోషా లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ నెల మాసం లో గిరిజనుల ఇలవేల్పు దైవమైన ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నా రు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు ని ర్వహించడం జరిగిందన్నారు. ఈ పూజ కార్యక్ర మంలో కుల పెద్దలు పోలం గట్టయ్య ,పోలం పో శాలు, బొడ్డు గట్టయ్య, జంగ మొం డయ్య, తోట దేవాకర్, పొలం లక్ష్మ య్య, బోమ్మిడి మల్లేష్,కూన రాజేందర్, జంగ చంద్రయ్య, తోట స్వామి, పొలం చిరంజీవి, దైనేని తిరుపతి, పొలం కిరణ్, బెల్లంకొండ శ్రీనివాస్, పొలం సతీష్,పొలం సంతోష్, బెల్లంకొండ రవితేజ, బెల్లంకొండ సుమన్, బొమ్మిడి సాయికుమార్, కూన దేవేం దర్,పొలం చిన్న సంతోష్, పొలం ప్రవీణ్ తోపాటు గిరిజన కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో బిజెపి 'రచ్చబండ'!



**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని పట్టణంలోని పాత అశోక్ థియోటర్ ప్రదేశం వద్ద బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గసభ్యులు పిడుగు కృష్ణ ముదిరాజ్ ఆధ్వ ర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. బిజెపి పాలన 11 సంవత్సరాలు విజయవంతంగా పూర్త యిన సందర్భంగా మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా సంకల్ప సాకార వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు అందమల్ల ఆనంద్ గౌడ్ సూచన మేరకు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా బిజెపి రామగుండం నియో జకవర్గం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, భారత ప్రధాని నరేంద్ర మోడీ సమర్థవంతమైన పాల నలో భారత దేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్తంగా అవతరించిందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం, సాదర దిశగా ఏలా ముందుకు సాగుతు న్నాము, చారిత్రాత్మక విజయాలు, అపరేషన్‌సింధూర్, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వంటి వాటి గురించి ప్రజలకు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి నగర్ మండల అధ్యక్షురాలు ఊర కొండ అపర్ణ, మాజీ మండల అధ్యక్షులు కోడూరు రమేష్, జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, తిలక్‌నగర్ మండల అధ్యక్షులు ఐత పవన్ కుమార్, నాయకులు జక్కుల నరహరి, అందే రాజ్‌కు మార్‌చారి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి బుంగ మహేష్, పిట్టల కొమురయ్య, అంకర్ భరత్, కళ్యాణ్, బాలు, ప్రథ్విరాజ్, దాసరి సుమ, పవన్‌లు పాల్గొన్నారు.

## అంతర్గామ్‌లో అయిదు దశాబ్దాలుగా శరణార్థుల వెతలు!




**ప్రజాపక్షం/రామగుండం :** భారత ప్రభుత్వం పునరా వాసం కల్పించినప్పటికి గత అయిదు దశాబ్దాలుగా వారి కష్టాలు తీరడంలేదు. ఉపాధి లభించిందని సంతో షపడిన కొన్నేళ్లకే ఆ ఉపాధి కోల్పోయి వీధిన పడ్డారు. ఆకలి, అనారోగ్య చావులకు గురయ్యారు. ప్రభుత్వాలు మారిన తమ బతుకులు మారడంలేదని పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని బర్మా, శ్రీలంక కాందిశీకులు ఆవేదనకు గురవుతున్నారు. ఇక్కడ మూతపడిన వీ వింగు, స్పిన్నింగు మిల్లుల్లో పనిచేసిన కాందిశీకులకు నేటి వరకు వేతన బకాయిలు ఇవ్వడంలేదు. పునరావా సకాలనీలో ఇంటి నివాస స్థలాలు కేటాయించడంలేదు. వీటి కోసం వారు గత యాభై ఏళ్లుగా పోరాటం చేస్తు న్నారు. శుక్రవారం అంతర్గాం మండల కేంద్రంలో ప్రపంచ కాందిశీక శరణార్థుల దినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా బర్మా, శ్రీలంక కాందిశీకుల సంఘం అధ్యక్షుడు జమ్ముల రామారావు మాట్లాడుతూ, ఇప్పటి కైన రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బర్మా, శ్రీలంక కాందిశీకులు పాల్గొన్నారు.

## హిందీ అనువాద పోటీల విజేతలకు బహుమతులు




**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామ గుండం ఎన్‌టిపిసిలో పట్టణ అధికారిక భాషా అమలు కమిటి(టిఓఎల్ఐసి) ఆధ్వర్యంలో హిందీ అనువాద పోటీలను శుక్రవారం నిర్వహించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గోదావరిఖని ప్రాంతీయ మేనేజర్ కార్యాలయం, (టిఓఎల్ఐసి) సభ్య కార్యాలయాల మధ్య ఈ పోటీలను నిర్వహించారు. పోటీల్లో 50 మంది పాల్గొనగా, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలు మంథని సతీష్, సంధ్య మాద్రి, గంగామణి చిప్రిశెట్టి, అరుణ సుధ, బి.మహావీర్, యష్ రాజేంద్ర, రామ్‌శ్రీకర్, బి.శ్రావణ్‌కు మార్, కె.అభిలాష్, అహ్మద్ షరీఫ్ మొహమ్మద్, పి.వెంకటేశ్వర్, కె.సతీష్‌కుమార్, సిహెచ్.శివ్ సతీష్‌కు మార్, కె.రవీంద్రలకు బహుమతులు ప్రధానం చేశారు. హిందీ అధికారిక భాషను ప్రోత్సహించేందుకుగాను ఎన్ టిపిసి సంస్థ కృషి చేస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ మేనేజర్ రవీంద్ర కుమార్ సింగ్, ఎన్‌టిపిసి అదనపు జనరల్ మేనేజర్(హెచ్‌ఆర్) బిజోయ్ కుమార్ సిక్దార్, సీనియర్ మేనేజర్(రాజ్‌భాష) ఆదేశ్‌కుమార్ పాండే, ఎస్‌బిఐ సీనియర్ మేనేజర్ ఫల్గుణి బెనర్జీ, సీనియర్ అసోసియేట్ బి.మహావీర్‌లు పాల్గొన్నారు.

### ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను

## పూర్తి స్థాయిలో పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా పరిష్కరించవద్దని, ప్రోసిద్యూరల్ ల్యాప్స్ చేయవద్దని అన్నారు. అధికారులు మానవతా దృక్పథంతో పని చేయాలని, అనవసరంగా దరఖాస్తులను తిరస్కరించవద్దని, భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వీలైనంతగా వరకు దరఖాస్తు పరిష్కారానికి మొగ్గు చూపాలని అన్నారు.ప్రతి మండలంలో పెండింగ్ ఉన్న భూ భారతి దరఖాస్తుల సంఖ్య ఆధారంగా జూన్ 23 నుంచి ఆగస్టు 14 వరకు రోజుకు ఎన్ని పరిష్కారం కావాలి, ఎన్ని బృందాలనం ఏర్పాటు చేసుకోవాలో ప్లాన్ చేసుకోని, అందుకు అనుగుణంగా బాధ్యతలను సిబ్బంది కేటాయించాలని అన్నారు. రెవెన్యూ సద స్సులలో వచ్చిన దరఖాస్తులకు మనం పరిష్కారం చూపలేని పక్షంలో దానికి గల కారణాలను తెలియజేస్తూ స్పష్టంగా జవాబు రాయాలని, దరఖాస్తుదారుని కార్యాలయాల చుట్టూ తిప్పుకునే ధోరణి ఉండవద్దని అన్నారు. ప్రతి మండలంలో తిరస్కరించిన దర ఖాస్తులు వాటికి గల కారణాలను తెలియజేస్తూ ఎక్సెల్ షీట్ తయారు చేయాలని అన్నారు.ప్రభుత్వ భూముల ఆక్రమణలు జర్గ కుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం మండలాల వారీగా భూ భారతి చట్టం దరఖాస్తుల పరిష్కారానికి అనుసరించే కార్యచరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఎ ఓ శ్రీని వాస్ , సి సెక్షన్ సూపర్డెంట్ ప్రకాష్ తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకంతో సొంతిటి కల సాకారం

(మొదటి పేజీ తరువాయి)

ఎవరైనా చేతివాటం ప్రయోగిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చ రించారు. ఇండ్లు లేని ప్రతీ నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తా మని, దళారులను నమ్మి ఎవరు మోసపోవద్దని ప్రజలకు సూచిం చారు. అనంతరం ఇంటిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇన్‌చార్జి మంత్రి 'తుమ్మల 'ను కలిసిన జిల్లా నాయకులు



**ప్రజాపక్షం/కరీంనగర్:** నూతనంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇం చార్జి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తుమ్మల నాగేశ్వర్‌రావు ను సచివాలయంలో జిల్లా నాయకులు డిసిసి అధ్యక్షుడు మాన కొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంలు కలిశారు. జిల్లాలోని పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, వివిధ అంశాలపై చర్చించారు.

## బెల్ట్‌షాపులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం పారిశ్రామిక ప్రాం తంలో ప్రతి వీధికో బెల్ట్‌షాపు ఏర్పాటు చేసి తెల్లవారు నుంచి అర్ధ రాత్రి వరకు అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని వెంటనే ఈ బెల్ట్‌షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పెద్ద పల్లి జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.వేణుకు శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న బెల్ట్‌షాపులకు అబ్కారీశాఖ అధికారులు అండగా నిలుస్తున్నారన్నారు. ఇష్టానుసారంగా బెల్ట్‌షాపుల ఏర్పాటు, కల్తీ మద్యం విక్రయాల వల్ల ప్రజలు ఇబ్బందులకు గుర వుతున్నారన్నారు. బెల్ట్‌షాపుల వల్ల యువత చెడు వ్యసనాలకు బానిస అవుతున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన తెలిపారు.